Tit-Bits of Animal Life

V22, No. 1, January 1924

KZm 211, No1 TB
N24.22.1
197957

1245

Vol. XXII] January, 1924 [No. 1

Society for the
Prevention of Cruelty
to Animals, Madras

21 FEB 1924

ENGLISH & TELUGU.

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు వర్తమాన సారము.

*Copies can be had on application to the*
*Honorary Secretary, S.P.C.A., Vepery, Madras.*

Annual Subscription, Half a Rupee, payable in advance.



EDITED BY
RAI SAHEB G. VENKATARANGA RAO, M.A.,
*Member of the S.P.C.A.*

చెన్నపురి: జీ. హిం. ని. సంఘపు మెంబరైన
రాయ్‌సాహేబు జి. వెంకటరంగరావు, ఎం.ఏ., గారివలన రచియింపబడియె.

PUBLISHED QUARTERLY.

A QUARTERLY JOURNAL—Vol. XXII. No. 1

**1924**

JANUARY—జనవరి నెల

## CONTENTS

### *English.*

| | PAGE |
|---|---|
| Notes of a Lesson on Kindness to Animals ... ... ... ... | 1 |
| Woman's Account of Her Zoo Friends. | 4 |
| The Knowing Birds: Men who command their confidence ... ... | 5 |
| Conservation of India's Cattle Wealth. | ,, |

## విషయసూచిక

### తెనుగు.

| | పుటలు |
|---|---|
| మానవుల అవివేకము ... ... ... | 5 |
| గుఱ్ఱముయొక్క సుగుణములు ... ... | 6 |
| కుక్కయొక్క సద్గుణములు ... ... | 7 |
| శునకవానరముల యద్భుతపు పనులు ... | ,, |
| మృగముల భాష ... ... | 9 |
| జీవకారుణ్యమును బోధించుటకై యేర్పరుపబడిన వారము ... ... ... | 10 |

# TIT-BITS OF ANIMAL LIFE.

A QUARTERLY ADVOCATE OF HUMANITY FOR SCHOOLS AND FAMILIES.

# జంతు వర్తమాన సారము.

పాఠశాలలోను ఇండ్లలోను పఠనార్హమగు మూడు నెలల కొకమారు ప్రచురింపబడు

జీవకారుణ్య విషయముల పత్రిక.

సంపుటము XXII.] JANUARY 1924-సం॥ జనవరి నెల. [సంచిక 1.


## Notes of a Lesson on Kindness to Animals

(PREPARED FOR THE USE OF SCHOOLS DURING THE LAST ANIMAL WEEK)

The object of the lesson is to impress on the mind of the pupil the rights of animals and their claims to humane treatment at all times.

Children must be taught that lower animals are God's creatures, as they themselves are and that they have the same right to life and protection.

The spirit of humanity towards the animal kind is best promoted by bringing home to the mind of the pupil that all living creatures are fundamentally alike in their nature and characteristics and that they are bound together by the ties and obligations of a common kinship.

The notion that man is the centre of the universe and that everything else has been brought into existence to minister to his wants and to gratify his desires is erroneous. As a matter of fact, man is one of a series of sentients, differing in degree but not in kind from beings below, above and around him.

Almost every noble quality for which man takes credit may be found in animals, which he, in his vanity and ignorance, imagines as lower than himself and of no consequence as moral entities.

Take dog as an instance and show that he is distinguished for his great intelligence, fidelity to duty, nobleness of nature, patience, courage and affection.

Narrate the following incident given by Romanes:—' A gentleman was in the habit of consigning his sheep to the charge of a Scotch collie without supervision. On one occasion he remained behind. On arriving at home late in the evening, he was astonished to learn that his faithful animal had not made her appearance with the drove. He immediately set out in search of her. But on going out into the streets, there she was coming with the drove, not one missing, and, marvellous to relate, she was carrying a young puppy in her mouth. She had been taken in travail on the hills, and how the poor creature had contrived to manage her drove in her condition is beyond human calculation, for her road lay through steeps all the way. Her master's heart smote him when he saw what she had suffered and effected. But she was nothing daunted, and after depositing her young one in a place of safety, she again set out full speed for the hills, and brought another and another, till she brought the whole litter, one by one ; but the last one was dead.

Narrate also

(1) The story of a dog who stood over the lifeless body of his master, grieving for recognition and starting at every flutter of his garments till he himself died of starvation.

(2) The story of the Dog of Ulysses who recognized his old master on his return to his native land, disguised as a beggar, after many years wandering.

(3) The story of Grey Friars' Bobby.

A poor man died in Edinburgh, in 1858, and was buried in the Grey Friars' church-yard. Among the mourners was a dog., The next morning, the old curator found him lying on the grave. He was a Scotch

terrier, with grizzled black and tan feet and nose. As dogs are not allowed in the churchyard, the curator drove him out. The second morning he was found on his master's grave It was cold and wet the third morning, but the dog was there, shivering and hungry. The old man, out of pity, fed him. The dog seemed to think that he had thus acquired a right to be there, and he made the churchyard his home. His right was recognised. One of the Royal Engineers paid his board for a time; but for six years the keeper of a restaurant near by fed him regularly. Every day, at the sound of the Castle gun, he went for his meals. When the dog tax was raised, the restaurant keeper was called upon to pay for 'Bobby.' He would have done so, but the dog would never recognise him as his master. The case came to the attention of the Lord Provost of Edinburgh who exempted him. As a mark of admiration of the dog's fidelity, he also presented him with a handsome collar with brass nails, on which was the inscription: 'Grey Friars' Bobby, presented to him by the Lord Provost of Edinburgh, 1867.' The dog died in 1872. He had made a multitude of friends, but he never acknowledged any other master than the poor man in his grave.

The lesson of this affecting story so impressed a good woman of England that she caused to be erected in Edinburgh a fountain which is surmounted by a bronze statue of 'Bobby.'

The monkeys are little inferior to men in the endowment of noble feelings and instincts. They are the most affectionate of all the animals, excepting the dogs and men. This affection reaches its culmination, as among men, in the love of the mother for her child. The mother monkey's little one is the object of her constant care and affection. She nurses and bathes it, licks it and cleans its coat, and folds it in her arms and rocks it as if to lull it to sleep, just as human mammas do. She divides every bite with her little one, but does not hesitate to chastise it with slaps and pinches when it is rude. The monkey child is generally very obedient, obedient enough for an example to many a human youngster.

The affection of monkeys is not confined to the love of the mother for her child, but exists among the different members of the same tribe, and extends even to human beings, especially to those who make any pretensions to do to them as they would themselves be done by. The monkey kept by Romanes became so attached to his master that he went into the wildest demonstrations of joy whenever his master, after an absence, came into the room. Standing on his hind-legs at the full length of his chain, and reaching out both hands as far as he could reach, he screamed with all his might. His joy was so hysterical that it was impossible to carry on any kind of conversation until he had been folded in his master's arms, when he immediately grew quiet.

The following account of the attachment of a male monkey to his murdered consort is a pitiful tale of human inhumanity and of simian tenderness and devotion:

'A member of a shooting-party killed a female monkey, and carried her body to his tent under a banyan-tree. The tent was soon surrounded by forty or fifty of the tribe, who made a great noise and threatened to attack the aggressor. When he presented his fowling-piece, the fearful effects of which they had just witnessed, and appeared perfectly to understand, they retreated. The leader of the troop, however, stood his ground, threatening and chattering furiously. At last, finding threats of no avail, the broken-hearted creature came to the door of the tent and began a lamentable moaning, and by the most expressive signs seemed to beg for the dead body of his beloved. It was given to him. He took it sorrowfully in his arms and bore it away to his expecting companions.'

In point of conjugal love birds cannot by any means be said to be inferior to human beings. The pining of love-birds for their dead sweet-hearts is well-known. The following account of the devotion of a widowed pigeon for her deceased consort sounds like a tale of human woe:

'A man set to watch a field much patronized by pigeons shot an old male pigeon who had long been an inhabitant of the farm. His mate, around whom he had for many a year cooed, whom he had nourished with his own crop and had assisted in rearing numerous young ones, immediately settled on the ground by his side. She refused to leave him and manifested her grief in the most expressive manner.

197957
KZ ... N 24.22.1



The labourer took up the dead bird and hung it on a stake. The widow still refused to forsake her husband, and continued day after day slowly walking around the stake on which his body hung. The kind-hearted wife of the farmer heard of the matter, and went to the relief of the stricken bird. On arriving at the spot, she found the poor bird still watching at the side of her dead, and making an occasional effort to get to him. She was much spent with her long fasting and grief. She had made a circular beaten path around the corpse of her companion.'

Narrate the story of Androcles and the Lion and impress upon the minds of the pupils how even animals appreciate the favours bestowed upon them and repay them as far as it lies in their power.

Androcles, a slave in Roman times, ran away from his cruel master and sought refuge in a cave. A wounded lion approached him and the slave extracted a thorn from his foot and so made friends with him. Androcles returned to civilization after three years, was captured and condemned to death. He was to be thrown to the lions, but when the punishment was to be carried out, the lion proved to be his old friend and his life was thus saved.

Clinch from all the above facts the conclusion that non-human beings are just as real beings with just as precious nerves and just as genuine feelings, emotions and instincts, as we ourselves and that, since they are our own kith and kindred, we have no right whatever to treat them as if they were mere things created for our exclusive use and enjoyment—to be set upon, beaten, maimed, starved, imprisoned, tortured, etc.

It is the worst tyranny for one being to set itself up as the sole end for which the Universe exists and to look upon and act towards others as mere means to this end.

When we realize that other beings are similar to ourselves, that our acts produce in them effects similar to what such acts produce when done to ourselves and that pain is pain and joy is joy everywhere, even as in us, we lay the foundations of that spirit of humanity and compassion which should inspire us in our treatment not only of our human brethren but also of our non-human fellow-creatures.

Give examples to show how great men are full of this tender, humane sympathy, which is ever quick to manifest itself in kindness and care for every living creature.

Narrate the following incident from the life of Lincoln:—In the early pioneer days, when he was a practising attorney and 'rode the circuit,' as was the custom at that time, he made one of a party of horsemen, lawyers like himself, who were on their way one spring morning from one court town to another. Their course lay across the prairies and through the timber; and as they passed by a little grove where the birds were singing merrily, they noticed a fledgling which had fallen from the nest and was fluttering by the roadside. After they had ridden a short distance, Mr. Lincoln stopped and, wheeling his horse, said, 'Wait for me a moment. I will soon rejoin you'; and as the party halted and watched him they saw Mr. Lincoln return to the place where the little bird lay helpless on the ground, saw him tenderly take it up and set it carefully on a limb near the nest. When he joined his companions one of them laughingly said, 'Why, Lincoln, what did you bother yourself and delay us for, with such a trifle as that?' The reply deserves to be remembered. 'My friend,' said Mr. Lincoln, 'I can only say this, that I feel better for it.'

Teach about the following—

(*a*) The meaning of the words 'cruelty to animals;'

(*b*) The difference between *taking the lives of animals* and *cruelty* with illustrative examples;

(*c*) The reasons for not mutilating cruelly the bodies of horses, bullocks, cows and calves for the purpose of conforming to fashion;

(*d*) The reasons for or against wearing feathers or bodies of birds for ornamenting caps, bonnets, dresses and the like which cannot be supplied without cruelty;

(*e*) Why no pain should be caused to animals but they should be made happy: and in what way this would tend to our happiness and the formation of a manly and humane character.

Enumerate examples of cruelty to animals—e.g. hunting to death for sport, shutting up in cages, catching in steel traps or otherwise torturing for man's pleasure or profit and exhort the pupils to

avoid themselves and prevent others from indulging in every form of cruelty and ill-usage.

Say a few words as to how animals help us and what care we should take in the treatment of domestic animals.

To treat an animal well, it is necessary to know something about its habits and its nature and we ought never to keep a creature unless we know how it must be fed and are able to give it all that it needs.

Denounce the ill-treatment and the most awful abuses on the part of those who keep animals for profit and exploit them for their private gain.

Appeal to all young men to enlist themselves as soldiers in the cause of humanity and fight actively against all forms of cruelty which they see perpetrated by heartless wretches around them, for which they may join the Band of Mercy League, a movement for the promotion of kindness to animals among the school-going children. The Band will admit persons who shall give their assent to the following pledge :—

> 'I will try to be kind to all living creatures
> And will try to protect them from cruel usage.'

The members will receive an attractive card of membership and the names of the members will be enrolled in forms supplied for the purpose. The Band will be named after the School or Distrit and meetings may be held from time to time in connection with the Band and the members encouraged to take part by giving readings and recitations. Stories and anecdotes may also be related. The Band will also encourage its members to avoid unkindness to one another and to all persons.

One of the honoured rulers of the world once said: 'No civilization is complete that does not include within its sphere of charity and mercy the dumb and defenceless God's creation.' Exhort every student to have this as the motto of his life.

Conclude with the following lines :—

> 'Among the noblest of the land,
> Tho' he may count himself the least,
> That man I honour and revere,
> Who, without favour, without fear,
> Always and ever, dares to stand
> The friend of every friendless beast.'

## Woman's Account of Her Zoo Friends

Fondling a leopard who, because of his fiery nature, was nicknamed 'Fire works' by his keeper at the London Zoo; sitting on a hippopotamus and persuading bears to take food from her lips—these are some of pastimes of Miss Gladys Callow, a Fellow of the Zoological Society, whose friendships with animals were described in a lecture to the Royal Photographic Society on Friday in mail week.

Miss Callow is a gentle, quiet-eyed school-teacher, and she appears to make friends with the most ferocious beasts of the jungle and swamp, and with fiercest birds of prey in a spirit of girlish playfulness.

### Race on a Tortoise

When a correspondent found her among her pets at the Zoo on Saturday she laughed merrily as she told him how she rode on the back of a 220 years old tortoise and coaxed him to achieve the record speed of three and a half miles an hour!

'I love every animal and bird in the Zoo, but my special pet is Rex the leopard,' she said, 'My friendship with him began when he was considered very dangerous. Seeing me coming one day, he came to the bars of his cage and pressed against them to get a good look at me. I took that to be a sign of friendliness, and I stroked him. After that I could do practically what I liked with him. We play one of our great games when I give him a bone and then take it out of his jaws. He knows that I will give it back to him. If I don't take it he pushes it into my hand, as much as to say, 'Come on, play up!'

### Stroking The Tiger

'I find that all the big cats—leopards, tigers and others—are just like our little domestic cats in their love of being tickled behind the ears and of being stroked gently. Rex makes all sorts of pretty noises when I play with him in this way.

'To gain any animal's confidence it is absolutely necessary to show no fear, and one should not cry out or back away when the animal comes near. Most animals are afraid of human beings, and if they are shown kindness and are treated as though they had some sense they will generally respond.'



Sometime ago Miss Callow attended to Bob, the hippopotamus, when he had a septic tooth. She helped his keeper to administer iodine, and then sponged out the beast's mouth. She even got on excellent terms with a hornbill that had attacked several persons and had inflicted an ugly wound on a man's head after cutting his bowler hat in two.

'There is no magic about me that enables me to make friends with the animals,' she insisted. 'They just happen to like me—and that's all there is in it.'

## The Knowing Birds
### MEN WHO COMMAND THEIR CONFIDENCE

A gentleman named Mr. Algernon Valentine is to be seen daily in Hyde Park exercising his almost hypnotic and even miraculous powers over the sparrows. He calls, and they come to him; he bids them go back, and they retreat; more wonderful than all, he bids them to eat, and they eat; and not to eat and they don't eat. There used to be for many years in the Tuileries Gardens in Paris a man who had the same hypnotic power over birds, and who gave an exhibition of his skill every day for years, to the great delight of the nursery maids and the children. Henry Ward Beecher, the great American preacher and one of the most wonderful orators, had something of the same power. He had only to sit on the verandah in his country home, and immediately, without his uttering a word or making any gesture, the verandah would be filled with all kinds of birds, who just came and looked at him and chirruped to him. He was said to be one of the sweetest natured people one could hope to meet.

## CONSERVATION OF INDIA'S CATTLE WEALTH

In a pre-eminently agricultural country like India the quality and quantity of the agricultural cattle is all important. The hopelessly poor and inadequate cattle stock of our country is clearly reflected in the abnormal prices of milk and its bye-products obtaining in this country. To solve this complicated problem the Bombay Humanitarian League has put forward a number of suggestions which they have sent broadcast. They suggest that (1) export of cattle be legally prohibited and the law be vigilantly enforced; (2) cattle farms be maintained by the State to give the public an idea of improving and maintaining the breed of cattle; (3) cruelty to animals and negligence in keeping them be made punishable by law; (4) cattle exhibitions be held by the State annually and prizes be awarded to the owners of the best bred and well-kept animals to encourage love for animal breeding and cattle preservation; (5) Gaucharans (Pasture-grounds) be specially allotted in reasonable proportion throughout the limits of the State; (6) slaughter of useful animals as cows, buffaloes, bullocks, be prohibited by law; (7) to encourage agriculture, cultivating class be given special concessions and their rights be specially guarded; new and successful methods of agriculture be encouraged; (8) humane education be introduced in the school curricula; (9) animal sacrifice and killing for sport be banished by the State making them punishable by law; and (10) slaughter houses be kept closed at least on religious and festive occasions. We earnestly hope that these valuable suggestions will receive sympathetic consideration at the hands of the authorities and be given effect to as far as possible.

## మానవుల అవివేకము.

తండ్రి సంపాదించియుంచిన ధనమును పాలించకయు, వృద్ధిచేయకయు దుర్వ్యాపారములందు ఖర్చుపెట్టి పాడుచేసి యన్నవస్త్రములకు సహితము మార్గములేక కష్టపడు దుష్పుత్రులవలె కొందఱు నీచు లీశ్వరుడు మన క్షేమముకొఱకును, జీవనముకొఱకును పరమానుగ్రహముతో నొసఁగిన జంతుజాలమును తఱిమెఱింగి యాహారము లిడకయు, మితిమీఱిన పనులను వానిచేత చేయించియు, పలుబాములకు లోఁబరచి వానిచేఁ బొందఁదగిన ప్రయోజనములకు దూరులై, [illegible] లోప ముచే ననేక [illegible] లోనై [illegible] చున్నారు.

197957

మృగములను, వాని గుణములను, వానిచేఁగల్గు ప్రయోజనములను గుఱించి కొంచెము వివరింతము.

జంతువులు గృహ్యములనియు, వన్యములనియు రెండు విధములు. ఇండ్లయందు మచ్చికచేయఁబడునవి గృహ్యములు, వనములందుండునవి వన్యములు. వన్యములు సహితము మచ్చికచేయఁబడుటచేఁ గృహ్యములుగాఁ గలవు. మొత్తముమీఁద మృగములన్నియు మనుష్యుల కుపకారకములే. గోవృషభములను గుఱించి యింతవరకే చెప్పియుంటిమి. గేదెలను, దున్నలను గుఱించి కొంచెము విచారింతము. గేదెలు సహితము గోవులవలె మనుష్యులకు ప్రయోజకములే. అయితే, ఇవి కొంచెము మూర్ఖస్వభావము గలవి. వీనిపాలు పానమున కుపయోగించదు. వీనిపాలు దప్పమైనది. అందువలన వెన్న మెండుగా లభించును. దున్నలు పొలము దున్నుటకును, బండ్లులాగుటకును పనికివచ్చుచున్నవి. గుఱ్ఱములను గుఱించి యిదివరకే కొంచెము చెప్పియుంటిమిగాని వానినిగుఱించి చెప్పఁదగిన విషయము లింక ననేకములు గలవు. తురగము లుత్పత్తియగు దేశములు పెక్కులుగలవు. అందువలన హయములు, ఆరట్టజములు, సైంధవములు లోనగు దేశసంబంధములైన యనేక నామములచేఁ బిలువఁబడుచున్నవి. ఆరట్టజములనఁగా యరబ్బిగుఱ్ఱములని యర్థము. సంస్కృతభాషయందు ఆరట్టమని యరబ్బిదేశమునకు పేరు. ఇవి స్వారిచేయుటకును, బండ్లులాగుటకును, బరువుమోయుటకును, యుద్ధమునకును నుపయోగించుచున్నవి. శీఘ్ర ప్రయాణమునకు యోగ్యములైన పొగబండిలోనగునవి యేర్పడుటకు పూర్వము ఇవియే శీఘ్ర యానసాధనములై యుండినవి. ఇవి తమ యజమానుని బాగుగా గుర్తుపట్టఁగలవి. యజమానుని మాటలు సన్నలు లోనగునవి దెలిసి యతఁడు చెప్పినట్లు వర్తించును. పోషకునియందు చాలా ప్రేమగలవి. గుఱ్ఱమును గుఱించిన పురాతనపు కథయొకటి గలదు.

పూర్వమొక యరబ్బివాఁడు ఒక గుఱ్ఱమును ఎక్కుడు మక్కువతో సాకుచుండెను. అది యతనియందు ప్రేమగలిగి యతఁడు చెప్పినచొప్పున చేయుచుండెను. ఇట్లుండ నొకనాఁడు నడిరేయి కొందఱు చోరులు అరబ్బివాని యింటఁ బ్రవేశించి యతని ధనమంతటిని దోచుకొని యరబ్బివాని కాలుసేతులుగట్టి లాగికొనిపోయి యడవిమధ్యలోఁ బడవైచి వెళ్లిపోయిరి. ఆ కోలాహలముచే మేల్కాంచిన యతని బంధువులు సొత్తు కొల్లతోపాటు యజమానుఁడు దారపోవుటచే విచారించుచు వెదకుచుండిరి. ఇట్టి సమయమున యరబ్బివాని ప్రాణమిత్రంబైన యశ్వరత్నము దన యజమానుఁడు కానరాకపోవుటచే వగచుచు కండ్లనుండి దారలు దారలుగా నీటినిఁగార్చుచు చోరుల యడుగుల జాడ నరయుచుఁబోయి యడవిమధ్యఁ ద్రాళ్లచే బద్ధుఁడై విచారించుచున్న యజమానునిఁ గని యానందాశ్రువులచే నాతనిఁ దడుపుచు మృదుమధురములైన సకిలింతలచే నానందము వెలువరించుచు నాతని దేహమున గాయము తగులకుండ బంధనపుత్రాళ్లను పండ్లచే నొక్కిపట్టి తిన్నగా గృహమునకు తీసికొనివచ్చి వదలెను. దీనినిఁ జూచిన జనులు ఆశ్చర్యమగ్నులైరి. అతని బంధువులును అతడును సంతోషపూరితులైరి. బంధవిముక్తుఁడైన యరబ్బివాఁడు తన హయమును ముందుకంటె మఱింత యధికముగా ప్రేమించుచుండెను. అది మృగమైనను దాని కృతజ్ఞత యెట్టిదో చూడుఁడు.



కుక్కను గుఱించి యిదివరకే కొంచెము చెప్పియుంటిమి. అయినను దానినిగుఱించి చెప్పఁదగిన విషయములింక ననేకములు గలవు. కుక్క తన ప్రభువును బాగుగా గుర్తించఁగల జంతువు. అది తన యజమానునిఁ జూచిన తోడనే, తోకనాడించియు, భూమిమీఁదపడి పొరలియు, తన ముందటికాళ్లను యజమానుని మీఁదనుంచి మోము ఇటు అటు త్రిప్పియుఁ దన యానందమును వెలువఱుచును. కుక్కలు గృహసంరక్షమునకును, మేకలు, గొఱ్ఱెలు వీని మందలను గాచుటకును, యజమానునికి సేవకునివలె దోడ్పడుటకును నుపయోగించుచున్నవి. ఇంకను నివి నేర్పినకొలది మనుష్యులకు వలసిన యనేకపనులను చేయుచున్నవి. ఇవి పట్టెడన్నముచేఁ దృప్తిఁబొంది దమ ప్రాణముసహితము యజమానునికై దారవోయును. కుక్కజాతిలో ననేక భేదములు గలవు. అవి వేరు వేరు పనుల కుపయోగించుచున్నవి. ఎత్తైనయొక జాతికుక్క వేటకుపయోగించును. దేశాంతరమందు బలిష్ఠమైన యొక జాతికుక్క గలదు. అది నీటియందు బాగుగా నీదఁగలదు. ఈ జాతికుక్కలు, లోతైన నీటియందును, ప్రవాహమునందును నజాగ్రత్తచేఁ బడి ప్రాణాపాయమందున్న యనేక మనుష్యులను గాపాడఁగలిగినవి. యూరోపులో నొక గ్రామమున నేడువందల గొఱ్ఱెలుగల యొక మందను ఇద్దఱు గొల్లవాండ్రు మేపుచుండిరి. వారితోఁగూడ వారి కుక్కయును మందకు కావలియుండును. ఒకనాడు నడిరేయి కొండసమీపపు బయలున గొఱ్ఱెలమంద నిలిచియుండఁగా తటాలున యాకసమున మబ్బుక్రమ్మి యుఱిమిన యా శబ్దము విని జడిసిన గొఱ్ఱెలు మందనుండి వీడి కొండలోయలలో నానాముఖములై చెదరి పారిపోయెను. గొల్లవారు వానిని యాపుటకై ప్రయత్నించిరిగాని యా చీకటిలో నాపలేకపోయిరి. తుదకు గొఱ్ఱెలన్నియు మందనుండి వీడి చెల్లాచెదరై పోయినవి. ఆ గాఢాంధకారమున కుక్క యెక్కడికేగినదో వారెరుగరు. గొఱ్ఱెలకై చింతిల్లుచు వారిద్దఱును రాత్రియంతయుఁ గొండకనుమలలో వెదకిరిగాని ప్రయోజనమేమియు లేకపోయెను. వారు తెల్లవారునంతవరకును వెదకివెదకి విసిగి యొక గొఱ్ఱెయయిన యగపడకపోవుటచే వ్యసనాక్రాంతులై యీ సంగతిని తమ యజమానునికిఁ దెలుప నిశ్చయించుకొని మరలుచు వెనుకకుఁ దిరిగిచూచిరి. అప్పుడు వారికిఁగల్గిన సంతోషమునకు మేరయే లేదు. వారు తమకు సమాచారము దెలుపుటకై వెదకుచున్నదానివలె నలువైపులఁ జూచుచు తమకై విచారించుచున్న కుక్కను దానికి వెనుకవైపున గొఱ్ఱెలమందను జూచిరి. చూచియు వారు కుక్క [illegible] తనచేత చిక్కిన కొన్ని గొఱ్ఱెలనుమాత్రము మరలించి తెచ్చియున్నదని దలఁచిరిగాని దగ్గఱపోయి మందలోని గొఱ్ఱెల నెంచి చూడఁగా నొకటియైనఁ దగ్గక యేడువందల గొఱ్ఱెలును నుండుటంగని యేక కాలమున యాశ్చర్య ఆనందసముద్రమగ్నులైరి. ఆ యర్ధరాత్ర సమయమున నా కట్టుచీకటిలో నా కుక్క యెట్లా గొఱ్ఱెలను కనిపెట్టి యొకచోట ప్రోగుచేసి రాత్రియంతయును మందను కాపాడఁగలిగినదో నెవ్వరు నెరుగరు. ఈ కుక్క చేసినపని పదిమంది గొల్లవారు సహితము చేయఁజాలరు. ఇట్టి యత్యంతోపకారియు నవపరాధియునగు జంతువును దుడ్డుకఱ్ఱతో మోది నడివీథిని చంపుట యెంత ఘోరకృత్యమో చూడుఁడు.

శునకమును గుఱించి మఱియొక ప్రాచీనేతిహాసము గలదు. ఒక యూరునందొక పెద్ద

మనుష్యునియొద్ద నొక కుక్కయుండెను. అది చాలా తెలివితేటలుగలిగి యజమానుని ప్రేమించుచుండెను. ఒకనాడు యజమానుడు ఒక పనిమీఁద మఱియొక గ్రామమునకు పోవఁ దటస్థించినందున గుఱ్ఱము నెక్కి తన ప్రియమైన సారమేయమును వెంటఁబెట్టుకొని బయలుదేఱెను. కొంత దవ్వుపోఁగా నెండ యధికమైనందున నొక యేటియొడ్డున దిగి గుఱ్ఱమును నీరుద్రావించి యొక వృక్షమున బంధించి దానికై తెచ్చిన సెనగలను దిననిచ్చి తానును వృక్షచ్ఛాయ సేదదేఱి, పాథేయపు మూటను విప్పి మధురపదార్థమును భుజించి, కుక్కకును వలసినంత యాహారమిడి మరల పయనమై యశ్వము నారోహింపగా నతని కుక్క ముందఱ నిలిచి మొఱుఁగసాగెను. దానిని లక్ష్యపెట్టక పెద్దమనుష్యుడు గుఱ్ఱమును నడపఁగాఁ గుక్క మఱింత యధికముగా మొఱిగెను. అప్పుడును యజమానుడు తానన్నము భుజించిన యేటియొడ్డున రూకలసంచిని పెట్టి మఱచుటను జ్ఞప్తికి తెచ్చుకొనక కుక్క నిష్కారణముగా మొఱుఁగుచున్నదని తలఁచి కుక్కను యదలించి పాఱఁదోలి, గుఱ్ఱమును పోవనిచ్చెను. కుక్క యంతటితో విరమింపక గుఱ్ఱపు ముందఱి కాళ్లను కొఱుకఁబోయెను. అప్పుడును యజమానుడు ధనవిషయమైన జ్ఞప్తిలేనివాడై కుక్కకు పిచ్చిపట్టినదనుకొని తనచేతి తుపాకిచే కుక్కను కాల్చివైచెను. ఇట్లు యజమానునిచేఁ గాల్పబడి గుండుతగిలిన గాయమునుండి నెత్తురుగారఁగాఁ గృతజ్ఞతగల యాకుక్క మెల్ల మెల్లగా కుంటుచు యజమానుని పైకపు తిత్తి యుండుచోటికి వెళ్లి దానికి కావలిగా దాని దగ్గఱ పరుండియుండెను. పెద్దమనుష్యుఁడును కొంతదూరము వెళ్లి తన చొక్కాయజేబును దడవిచూచి విత్తపుతిత్తిని కానక, యేటియొడ్డున యన్నము మెసవిన చోటయుంచుట జ్ఞప్తికివచ్చి గుఱ్ఱమును మరలించుకొని యచ్చటికిరాగా నచ్చట, రూకలసంచియు దానిప్రక్కన నెత్తురు వరదలైపారఁగా పరితపించుచు పరుండియుండు కుక్కను జూచెను. కుక్కయును నతనిఁ జూచిన తోడనే తోకనాడించుచు లేవ సత్తువలేనందున లేచుటకై పలుమాఱు ప్రయత్నించియు లేవ నేరక తన ప్రేమను వెలువరించుచు కొన్ని నిమిషములుమాత్రము జీవముతోనుండి పిదప ప్రాణములను వదలెను. యజమానుఁడును విశ్వాసముగల తన కుక్కను నిష్కారణముగా చంపినందులకై వగచుచు మరలి వెళ్లెను చూడుడు. కుక్కయొక్క కృతజ్ఞతను.

కుక్కయును, కోతులును మచ్చికచేసినేర్పిన యెట్టిపనులనైన చేయఁగలవు. దీనికి నిదర్శనముగాఁ బ్రస్తుతము తిరువల్లిక్కేణి పురమున జరుగు నొక యద్భుతకృత్యమును వివరించెదను. ఒక మనుష్యుఁడు ఒక కుక్కను మూడు కోతులను సాకి వానికి నేర్పఁగా నవి యీ క్రింది వేడుకలను చేయుచున్నవి. ఒక చిన్నబండి యందు ఈ మూడు కోతులను గూర్చుండి, వానిలో నొకటి యా బండికి గుఱ్ఱమునకు మాఱుగాఁ బూన్పఁబడిన కుక్కనోటి కళ్లెపు పగ్గములను చేతపట్టుకొని బండి సారథివలె యా కుక్కను దోలఁగా నా కుక్క పరుగిడుచున్నది. తక్కిన రెండు కోతులును బండిలోఁ గూర్చుండి స్వారిచేయు పెద్దమనుష్యులను బోలి గౌరవనీయమైన ఠీవితో మెలగుచున్నవి. మఱి యా బండినుండి యా కుక్కను విడిపించి దాని వీపునకు జీనికట్టించి నోటికి మునుపటివలె కళ్లెము తగిలింపగా ముందు సారథియైయుండిన కోతి యా కుక్క నారోహించి పగ్గములఁ జేతఁబూని స్వారిచేయఁగా నా కుక్క గుఱ్ఱమువలె పరుగెత్తుచున్నది. ఇంక నా కుక్క నోటికళ్లెమును



తీయించి, రెండు మొనలయందును నగ్నిజ్వాలతోఁగూడిన యొక యినుపకఱ్ఱను దానినోటి కందియ్యఁగా దాని మధ్యమును నోటఁగవ్వికొని యిటు అటు తిరుగులాడుచున్నది. మఱియు గుండ్రముగా వంపఁబడి రెండు మొనలను నదికిన యొక యినుపపట్టెను యజమానుడు రెండు లేక మూడు మూరలు పైకెత్తి చేతపట్టికొనఁగా యీ కుక్క యెగిరి దానిలో దూరి యీ వైపునుండి యా వైపునకును ఆ ప్రక్కనుండి యీ ప్రక్కకును దూఁకియాడుచున్నది. మఱియొక మానిసిచే మచ్చికచేయఁబడి మరగిన వేఱొక శునకము రాత్రివేళయందు యజమానుఁడు గ్రామమునకు వెలుపలనుండు ఒక పొలమునకు పోవఁగా నతనిముందఱ యొక సేవకునివలె యొక చిన్నదివటీని నోటకవ్వికొని పోవఁగా పలుమఱు చూచియున్నాము గదా. కావున శునకము యజమానుడు నేర్పిన సర్వకార్యములను నవలీలగాఁ జేయునంతటి శక్తిగల జంతువనుటయం దెట్టిసందియము లేదు.

## మృగముల భాష.

కొందఱు మనుజులు తిర్యక్కుల చేతనములనియు, వానికి వ్యవహారజ్ఞానము లేదనియు తలఁచుచున్నారుగాని, అట్లు తలచుట యజ్ఞానము, ఎందువలనన నవియును మనుష్యులవలె నొకటితో నొకటి సంభాషించుట, మంత్రాలోచన చేయుట, సేనలను గూర్చుట, వైరులను బరిమార్చుటలోనగు ఘనకార్యముల జరుపుచుండుటను ప్రత్యక్షముగాఁ జూచుచున్నాము గదా, దీనికి నిదర్శనముగా నొక కథను వక్కాణింతము.

పూర్వమొక నగరంబున నిద్దఱు వణిగ్వరులుండిరి. వారు చెఱియొక యుత్తమజాతీయ శునకమును సాకుచుండిరి. ఈ రెండు సారమేయములును పరస్పర విరోధులై యొండొంటిని చూచునపుడు తమ శత్రుభావమును వెలువరించుచుండెను. వీనిలో నొకటి పనులు చేయుటకు మరగినది. కావున యజమానుడు తనకేదైన యంగడిసరకులు కావలసినపుడు దాని గొంతులో నొక చీటినిఁగట్టి యంగడికి పంపును. అది యంగడికిపోఁగా వర్తకుడు శ్వానపుగొంతులోని లేఖను విప్పిచూచి దానిలో వ్రాసియుండు వస్తువుల నొక మూటఁగట్టి యా మూటను శునకపుగొంతునకు కట్టఁగా నదియు నింటికివచ్చుచుండును. ఇట్లుండ నొకనాడా శ్వానము వాడుకచొప్పున మూటను మోసికొని యంగడినుండి వచ్చుచుండఁగా దారిమధ్యమునఁ గొన్ని తుచ్ఛపు శునకములు ఆ మూట నపహరింపఁదలచి దానితో పోట్లాడి దానిని కఱచి దుస్సహములైన బాధలు పెట్టుచుండెను. వీనినన్నిటి నెట్టట్టో యోర్చి వానినుండి తప్పించుకొని యా శునక మింటికివచ్చి మూటను వదలిపెట్టి యతిత్వరతో నచటనుండి యెచటికో వెడలిపోయెను. ఎన్నడు నిట్లుపోవని శ్వాన మెచటి కేగుచున్నదోయని యజమానుడు కనిపెట్టియుండెను. ఆ శునకమును తిన్నగా తన విరోధియైన వర్తకుని కుక్కయొద్ద కేగెను. ఏగి యవి యొండొంటిని వాసనచూచుకొని గుయిగుయులాడుచు తోకలాడించుచు కొంతసేపుండి తరువాత రెండును గలసి యచటికి కోసెడి దూరముననున్న యొక గ్రామమునకు వెళ్లి యచ్చో నొక్క కమ్మరవాని యింటనున్న యొక మోటుకుక్కను జేరి దానితోఁ జెలిమిచేసికొని యించుక విశ్రమించి పిదప మూడు కుక్కలును నచ్చోటువిడిచి పయనమై తొల్లిటిపురముఁజేరి యంగడివీధినిఁ బ్రవేశించి యొక్కపెట్టున సూటిగా మొదటి కుక్కను బాధించిన శ్వానములపైఁబడి కరచి నెత్తురు

వరదలుకట్ట కండలూడఁదీసి కాట్లాటకు రేగినవని తెలియవచ్చినది. వీనికి యొకదాని భావము మఱియొకదానికిఁ దెలుపుటకును, అది దానినిఁ దెలిసికొనుటకును మార్గమేదియో యుండినంగాని, మొదటి కుక్క తన విరోధియనుగ్రహంబెట్లు సంపాదింపఁగలిగినదో, మూడవకుక్క ప్రక్కని గ్రామముననుండుటను ఎట్లు తెలిసికొనఁజాలినదో, యీ రెండును గలసి తమ యాలోచనకు మూడవ కుక్కను ఎట్లు లోఁబరుచుకొన నేర్చినవో, పగసాధించుటయే ముఖ్యోద్దేశమని తక్కినవానికెట్లు బోధపడినదో యెవ్వరికి నూహింప శక్యముకాదు. ఇందులో మఱింత యాశ్చర్యమును పుట్టించు నంశమొకటి గలదు. ఇదంతయు జరిగినపిదప మొదటి రెండు కుక్కలును పూర్వపు ద్వేషమునకు మొదలిడినవి. అందుచే నప్పటి యైకమత్యము యేదోయొక విశేషకార్య నిర్వాహార్థము ఆ కాలమునకుమాత్ర ముండఁదగినదిగా నొకతీరున నేర్పరుచుకొన్నదిగా నుండనోపునని తలఁచవలసియున్నది. ఆహా, ఒక రాజు తన ముఖ్యమంత్రులతో యోచించి, చతురంగబలమును కూర్చికొని శత్రువులను జయించునట్లు ఈ కుక్క తన బుద్ధిచాతుర్యముచే పగవారినెట్లు గెల్చినదో చూడుడు.

### జీవకారుణ్యమును బోధించుటకై యేర్పరుపఁబడిన వారము.

జీవదయను గుఱించి, అమెరికా, ఇంగ్లాండు, లోనగు దేశములందు ప్రతి సంవత్సరమును దానికై నియమింపఁబడిన వారమంతయును, పాఠశాలలు, కళాశాలలు, వీనిలోని బాలురకు ప్రాణి దయగల మహనీయులు, జీవానుకంపయన నెట్టిదో, దానినెట్లు అనుభవమునకు తేవలయునో, దానిచేఁ గలుగు నానంద మేలాటిదో, అను విషయములను గుఱించి పెక్కు ఉపన్యాసములను జరుపుచున్నారు. అట్టి యుపన్యాసముల ముఖ్యాంశములను గ్రహించి, బాలురు అంతవరకును వారాచరించుచుండిన జీవహింస లోనగు దుష్కార్యములను వదలి, దినదినమును యీ యనుభవము వృద్ధిచేయుచు దానిచేఁ గలుగు నమితానంద మనుభవించుచున్నారట. ఆలాగుననే కలకత్తానగరమందును జరుపఁబడి బాలురు చాలావరకు ప్రాణి దయావిషయమైన సద్భావవృద్ధిఁ బడయుచున్నారు. అట్లే చెన్నరాజధానియందును జరుపవలయునని తలఁచి జీవహింసా నివారణ సంఘపువారు కడచిన నవంబరు నెలయం దొకవారమున నీ ప్రకారము జరుపవలయునని ప్రకటించిరి.

ఆ ప్రకారమే ప్రతి పాఠశాలా కళాశాలలయందును నియమితవారమున, ఉపాధ్యాయులు జీవహింస నాపవలయుననుటను గుఱించి పలువిధములుగా బోధించిరి. కొందఱు క్రైస్తవాచార్యులు సహితము వారివారి యాలయములందు యీ విషయమును గుఱించి పలువిధములుగ నుపన్యసించిరి. సంవత్సరమున నొక వారముమాత్రము బోధింపఁబడిన యీ ప్రాణిహింసా నివారణ బోధనలను వినిన ప్రతి బాలుడును వానిలోని సారాంశములను గ్రహించి యొక్కొక్క దినమును కించిత్తు కించిత్తైనను ప్రాణులను బాధలనుండి తొలగించియు, చేతనైనంతవర కుపకరించియు, దానిచేఁ గలుగు నానందము ననుభవించుచు, శ్రవణ, జ్ఞానవిషయమైయున్న జీవహింసా నివారణమును క్రమక్రమముగా ననుభవవిషయమగునట్లు చేయుదురని నమ్ముచున్నారము.

PRINTED BY GEORGE KENNETH AT THE DIOCE[illegible] PRESS, POST BOX 455 [illegible]DRAS.—z. 3752

197959
KZM 211, N017B
N24 22.1

## THE SANDPIPER.

Across the narrow beach we flit,
  One little sandpiper and I;
And fast I gather, bit by bit,
  The scattered driftwood, bleached and dry.
The wild waves reach their hands for it,
  The wild wind raves, the tide runs high,
As up and down the beach we flit—
  One little sandpiper and I.

Above our heads the sullen clouds
  Scud black and swift across the sky;
Like silent ghosts in misty shrouds,
  Stand out the white lighthouses high.
Almost as far as eye can reach
  I see the close-reefed vessels fly,
As fast we flit along the beach—
  One little sandpiper and I.

I watch him as he skims along,
  Uttering his sweet and mournful cry;
He starts not at my fitful song,
  Or flash of fluttering drapery;
He has no thought of any wrong,
  He scans me with a fearless eye;
Staunch friends we are, well tried and strong,
  The little sandpiper and I.

CHELIA THAXTER.

# Convictions for the year 1923

This return is published to inform the public of the nature and extent of acts of cruelty to animals discovered by the Society in the City of Madras.

The following CONVICTIONS for cruelty to animals were obtained in Madras for the 12 months of 1923 by the Society's Agents:—

| | | |
|---|---|---|
| 1. | Working Horses in an unfit state | 70 |
| 2. | Do. Ponies do. | 462 |
| 3. | Do. Bullocks do. | 1,753 |
| 4. | Do. Buffaloes do. | 4 |
| 5. | Do. Mules do. | ... |
| 6. | Cows ill-treated | 1 |
| 7. | Calves do. | 40 |
| 8. | Fowls do. | 1 |
| 9. | Donkeys do. | 1 |
| 10. | Goading Bulls | .. |
| 11. | Overloading | 3 |
| 12. | Owners causing cruelty | 23 |
| | Total | 2,358 |

1923-వ సంవత్సరము 12 మాసములలో జీవహింసక్కై చేయబడిన దండనల జాబితా:—

| | | |
|---|---|---|
| 1. | పాటుపడుటకు శక్తిలేనంత గాయములతో నున్నట్టియున్న బాధించి పనులు చేయించుచుండిన గుఱ్ఱములకై శిక్షింపబడిన నేరములు | 70 |
| 2. | ,, టట్టులను ,, | 462 |
| 3. | ,, ఎద్దులను ,, | 1,753 |
| 4. | ,, పోతులను ,, | 4 |
| 5. | ,, కంచర గాడిదలను ,, | ... |
| 6. | గోవులను క్రూరముగా బాధించిన నేరములు | 1 |
| 7. | దూడలను ,, | 40 |
| 8. | కోళ్లను ,, | 1 |
| 9. | గాడిదలను ,, | 1 |
| 10. | ఎద్లను ముల్లుకోలతో పొడిచినది | ... |
| 11. | ఎక్కువ బరువును మోసినది | 3 |
| 12. | సొంతగాండ్రు చేసిన పైనుదహరింపబడిన నేరములు | 23 |
| | వరసి... | 2,358 |

**ఈ సంఘమునకు సంబంధించిన కార్యములు, దాతలు ఇష్టపడి యుపకారముగా ఇచ్చు ధనమువలననే జరుపబడుచున్నవి.**

**The Society is supported only by Voluntary Contributions.**